మాతృభాషను పరిరక్షణకు కృషి చేయండి

కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ రాజు

విశాలాంధ్ర - బొబ్బిలి : మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ నేపథ్యంలో స్థానిక కళాభారతి వద్దనున్న తెలుగు తల్లి విగ్రహానికి కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యులు పూలమాలవేసి మాతృభాష కాపాడుకుందాం - పరిరక్షించుకుందాం అంటూ పిలుపు నిచ్చారు. మాతృభాష ను కాపాడుకోవడం తోనే ఆ జాతి ప్రజల సంస్కృతి, సంప్రదాయాల విలువలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో రాజ కళాశాల తెలుగు భాష బోధన చార్యులు డాక్టర్ బి. శ్రీ రాములు, సభ్యులు సి. హెచ్.జే ప్రవీణ్ కుమార్, కె.రామకృష్ణ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రౌండ్ ట్రూతింగ్ పనుల పరిశీలన

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో మంగళవారం తాసిల్దార్ డీ.రాజేశ్వరరావు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం' లో భాగంగా తెర్లాం మండలము నెమలాం గ్రామ రెవెన్యూ గ్రామ పరిధిలో జరుగుతున్నటువంటి గ్రౌండ్ ట్రూతింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దారు మాట్లాడుతూ సర్వే టీము తప్ప కుండా రైతుల సమక్షంలోనే వారి వారి పొలాలను కొలతలు తీసుకోవాలని మరియు అప్పగించిన పనిని ప్రభుత్వ నిబంధన మేరకు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతీ రైతు కూడ తమ పొలాలు దగ్గరకు సర్వే టీమ్ వచ్చినప్పుడు వారి యొక్క ఆధార్ నెంబర్ మరియు మొబైల్ నెంబర్ తీసుకువచ్చి సర్వే టీమ్‌కు అందచేసి సహకరించవలసిందిగా రైతులను కోరారు.

మహాశివరాత్రి పుణ్యగిరి ఆదాయం రూ.16,12,055/-

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మహాశివరాత్రి జాతరకు గాను దక్షిణ కాశీగా పేరు పొందిన పుణ్యగిరిలోని శ్రీఉమా కోటి లింగేశ్వర స్వామి, దారగంగమ్మ అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు ద్వారా రూ. 16,12,055/- ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ కె.నాగేంద్ర వెల్లడించారు. ఆలయ ఇన్స్పెక్టర్ వైవీ రమణి పర్యవేక్షణలో మంగళవారం జరిగిన హుండీ లెక్కింపులో రూ.5,77,478/-లు రాగా టిక్కెట్ల ద్వారా రూ. 8,20,065, ప్రసాదం అమ్మకాలు ద్వారా రూ.1,93,480, విరాళాలు ద్వారా రూ.21,032 మొత్తంగా రూ.16,12,055/-ల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. కాగా గత ఏడాది పుణ్యగిరి జాతర ఆదాయం రూ.12,43,378/- రాగా ఈ ఏడాదికి రూ. 16,12,055 వచ్చిందని, గత ఏడాది కన్నా రూ.3,68,677/-ఆదాయం పెరిగిందని ఈఓ నాగేంద్ర తెలిపారు. కాగా హుండీల లెక్కింపు కార్యక్రమంలో ట్రస్టు బోర్డు చైర్మెన్ పొలమరశెట్టి రామకృష్ణ, డైరెక్టర్లు గార్లపాటి సత్యసాయి, కోడూరు శ్రీనివాస్, ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సింగరాయిలో సమగ్ర భూ సర్వే ప్రారంభం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని సింగరాయి గ్రామ సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జగనన్న సమగ్ర భూ సర్వేను మంగళ వారం ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకట్రావు తెలిపారు. ఈ సమగ్ర భూ సర్వేను మండల సర్వేయర్ అప్పలనాయుడు, రీ సర్వే డి.టి అర్జున్, సచివాలయ సర్వేయర్ అరుణ, వీఆర్వో సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరచుకొని, వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రజలు తమ భూ సమస్యలను ఈ రీ సర్వే ద్వారా పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇదొక మంచి అవకాశంగా భావించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోని గ్రామంలో రైతులు మిగతా రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఎన్నికల కోడ్ వక్కనపెట్టి ప్రైవేట్ హోటల్లో డిగ్రీ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించిన ఆంధ్ర యూనివర్సిటీ విసి ప్రసాద్‌రెడ్డిని మరియు రిజిస్ట్రార్ని సస్పెండ్ చేయాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బాలాజీ జంక్షన్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఎన్ నాగభూషణం పి రామ్మోహన్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం విశాఖపట్నంలో గల ప్రైవేట్ హోటల్లో ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి మరియు రిజిస్టర్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా సరే వాటిని పట్టించుకోకుండా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి, వైఎస్ ఆర్సిపి అభ్యర్థికి ఓట్లు వేయాలని లేని పక్షంలో ఇబ్బందులు గురవుతారని బెదిరించడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. ఇదేవిధంగా కొనసాగాలనుకుంటే వైస్ ఛాన్సలర్ పదవికి రాజీనామా చేసి వైసిపి కండువా కొప్పుకుని ప్రచారం చేసుకోవాలని విమర్శించారు. ఇదే కాకుండా గత వారంలో రాయలసీమ జిల్లాల ఆర్జెడి ప్రతాపరెడ్డి కూడా అర్ధరాత్రి పూట ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించి బెదిరించటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తన అభ్యర్థిని గెలిపించుకోవడానికి చట్టాలను తుం గలోకి తొక్కడం సరికాదని విమర్శించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఓటమి లక్ష్యంగా ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందని, దానిలో భాగంగానే రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీ, విసి ప్రసాద్ రెడ్డి లను ఇలా బెదిరింపులు దిగడానికి పాల్పడడం ప్రభుత్వం చేతకాని తనమే అని విమర్శించారు. ఇంత జరుగుతున్నా ఎన్నికల సంఘం నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉండటం పలు అను మానాలకు తావిస్తుందని విమర్శించారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి కాబట్టి ఎన్నికల నిర్వహణకు పైనుంచి ప్రత్యేక అధికారిని నియమించి ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా అక్రమాలకు పాల్పడిన రాయలసీమ జిల్లాల ఆర్జెడి ప్రతాపరెడ్డి అదేవిధంగా ఆంధ్ర యూనివర్సిటీ ప్రసాద్ రెడ్డిలను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్య మాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు రామకృష్ణ, రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు పి.రమేష్, లావణ్య డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సతీష్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు సోమేశ్, మణికంత, దీప్తి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ రాష్ట్ర బృందం తారకరామా ప్రాజెక్ట్ సందర్శన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నేడు సీపీఐ రాష్ట్ర బృందం జిల్లాలో ఉన్న తారకరామా ప్రాజెక్ట్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర బృందం పర్యటన చేపడుతున్నట్లు జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా బుధవారం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధి బృందం జిల్లాలో ఉన్న తారకరామా ప్రాజెక్ట్ ను సందర్శించి వాటి వివరాలను తెలుసుకుంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులను నిర్మించే వరకు సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు.

ఎల్లారమ్మ జాతరలో తగినంత బందోబస్తు ఏర్పాటు చేయండి

జిల్లా ఎస్పీ దీపికాపాటిల్ ఆదేశం

విశాలాంధ్ర - జామి : ఈనెల 26నుంచి 28 వరకు జరగబోయే జామి ఎల్లారమ్మ జాతరలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగిన విదంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ జామి పోలీసు సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆమె జామి స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని ఖైదీల గదులను,స్టేషన్ పనితీరును పరిశీలించారు. అనంతరం రికార్డు షీట్‌లను, సిడి ఫైల్స్‌ను తనిఖీ చేసారు. కేసుల దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం జామి ఎల్లారమ్మ జాతర వివరాలను తెలుసుకుని జాతరకు ఎంత స్థాయిలో భక్తులు తరలివస్తారో తెలుసుకున్నారు. గతేడాది అనుభవాలను గుర్తుంచుకుని ఈఏడాది ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతర నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాదకరమలుపులు వద్ద హెచ్చరికబోర్డులను ఏర్పాటు చేయాలని ఎస్ఐ జి.వీరబాబుకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో జామి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై నేడు వర్క్ షాపు

పాల్గొంటున్న రెండు జిల్లాల అధికారులు

విశాలాంధ్ర - విజయనగరం : ప్రజావినతుల కార్యక్రమం స్పందన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన అంశాలపై విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా, మండల స్థాయి అధికారులకు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఒక ఓరియంటేషన్ వర్క్ షాపు నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి తెలిపారు. స్పందనలో వచ్చే వినతుల ఆయా అర్జీదారులు సంతృప్తిచెందేలా ఎలా పరిష్కరించాలి వంటి అంశాలపై రాష్ట్ర స్థాయి అధికారులు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రాధాన్యత వాటిని సాధించే విధానంపై కూడా అవగాహన కలిగిస్తారని పేర్కొన్నారు. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వర్క్ షాపులో ప్రణాళిక, పురపాలక, విద్యా, మహిళాశిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామ వార్డు సచివాలయ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు, మండలస్థాయిలోని తహ శీల్దార్‌లు, ఎంపిడిఓలు ఈ ఒకరోజు వర్క్ షాపులో పాల్గొంటారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జరుగుతుందన్నారు.

మధురమైన భాష తెలుగు

సెంచూరియన్ వీసీ జీఎస్ఎన్ రాజు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : మధురమైన భాష తెలుగు అని, ప్రాచీన చారిత్రక నేపధ్యం కలిగిన తెలుగు భాషను ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 70 మిలియన్ల ప్రజలు మాట్లాడుతున్నారని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. మంగళవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ఉచ్చారణ క్లిష్టతరమైనప్పటికీ భారతదేశంలో హిందీ తరువాత ఎక్కువ మంది మాట్లాడేది తెలుగు భాష అన్నారు. సభాధ్యక్షత వహించిన తెలుగు భాష పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష అమ్మ వంటిదన్నారు. ఐక్యరాజ్యసమితి పేర్కొన్న అంతరించిపోతున్న భాషలలో తెలుగు భాష ఉండటం బాధాకరమన్నారు. తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గిరిజన విశ్వ విద్యాలయం పరిపాలనాధికారి డాక్టర్ ఎన్‌వి సూర్యనారాయణ మాట్లాడుతూ సర్వ భాష తెలుగు భాష అని, తల్లి కడుపులో ఉండగానే తెలుగు అలవడుతుందన్నారు. అనంతరం నంది అవార్డు గ్రహీత దాసరి తిరుపతినాయుడు, లక్ష్మునాయుడు, రచయిత్రి సంతోషి తదితరులను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్వి రమణారావు, డాక్టర్ జక్కు రామకృష్ణ, డీన్ డాక్టర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు పాల్గొన్నారు.

ఓడిపోతారనే భయంతోనే వైసీపీ దాడులు

విశాలాంధ్ర - డెంకాడ : గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన అరాచక శక్తులు దాడిని ఖండిస్తూ మంగళవారం నెల్లిమర్ల నగర పంచాయతీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని కానీ రానున్న ఎన్ని కలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ఇలాంటి దాడులకు భయపడేది లేదని తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు అందరూ అండ దండగా ఉంటారని ఇలాంటి దాడులను సమర్థవంతంగా ఎదుర్కొని నిలబడాలని కోరారు ఈ కార్యక్రమంలో డెంకాడ మండలం మాజీ ఎంపీపీ కంది చంద్ర శేఖర్‌రావు టీడీపీ సీనియర్ నాయకులు సువ్వాడ రవి శేఖర్ నెల్లిమర్ల మండలం టీడీపీ అధ్యక్షులు కడగల ఆనంద్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద్ విజయనగరం పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి గేదల రాజారావు నెల్లిమర్ల నగర పంచాయతీ అధ్యక్షులు బైరెడ్డి లీలావతి నెల్లిమర్ల స్పోక్సు పర్సెన్ లెంక అప్పలనాయుడు, రాష్ట్ర సెల్ కార్యదర్శి రాజప్పన్న నెల్లిమర్ల నగర పంచాయతి కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ వీరభద్ర రావు, రెడ్డి వేణు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ అయిన మహదేవు శంకరరావు, తండ్రి అప్పలనాయుడు నివాసం బాగువలస. ఇచ్చిన భోగట్టాపై నేను పేపరు పబ్లికేషన్ నిమిత్తం జారీ చేయుచున్న పేపరు పబ్లికేషన్ నోటీసు.

నా క్లయింట్ మహదేవు శంకరరావు, తండ్రి అప్పలనాయుడు తే. 10-07-2019దిన నౌకోట్ల కిషోర్, తండ్రి సూర్యనారాయణ వద్ద నుండి 1296/2019 రిజిష్టర్ డాక్యుమెంట్ ద్వారా విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం చీపురుపల్లి పట్టణం ఆంజనేయ థియేటర్ ఏరియా నందు ఎస్.నెం.9-12లో సుమారు 242 చ॥గజల ఇంటి స్థలంను కొనుగోలు చేసియున్నారు. సదరు నౌకోట్ల కిషోర్, తండ్రి సూర్యనారాయణ తే. 28-11-2017దిన కుమిలి చంద్రశేఖర్ వద్ద నుండి రిజిష్టర్ సేల్ డీడ్ నెం. 2366/2017 ద్వారా కొనుగోలు చేసియున్నారు. సదరు కుమిలి చంద్రశేఖర్, తండ్రి కృష్ణంనాయుడు సేల్ డీడ్ నెం.2038/2015 ద్వారా 1) పొగిరి ఆదినారాయణ, తండ్రి (లేటు) సీతారాం, 2) మన్నె అన్నపూర్ణ, భర్త శ్రీరాంప్రసాద్‌ల వద్ద నుండి తేది. 26-12-2015 దిన సదరు స్థలంను కొనుగోలు చేసియున్నారు.

విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం చీపురుపల్లి పట్టణం, ఆంజనేయ థియేటర్ ఏరియాలో ఎస్.నెం.9-12లో సుమారు 242 చ॥గజల ఇంటి స్థలంనకు కుమిలి చంద్రశేఖర్, తండ్రి కృష్ణంనాయుడు పేరున తే.26-12-2015ది. 2038/2015 డాక్యుమెంట్ నెంబరు ద్వారా రిజిస్ట్రేషన్ కాబడిన రిజిష్టర్ డాక్యుమెంట్ నె. 2038/2015 నాక్లయింట్ వద్ద నుండి పోయినది. కావున సదరు రిజిష్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2038/2015, తేది. 26-12-2015, ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది తెలిపిన అడ్రస్‌కి గాని, క్రింది తెలిపిన ఫోన్ నెంబరుకు గాని పంపించి తెలియపర్చగలరని ఈ నోటీసు ద్వారా కోరడమైనది.

PAPPALA THAVITI NAIDU
ADVOCATE, & NOTARY
Approved by Govt. of A.P.
GO Ms.No. 2746 on 27-12-2011 renueled
Notary Licence Expired on 27-12-2026
CHEEPURUPALLI, Vizianagaram Dist.,
Cell : 9490930669, 8328289625

పార్వతీపురం మన్యం

సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - కొమరాద : మండలంలో మంగళవారం గంగిరేగివలస గ్రామ సచి వాలయం మరియు అంగన్వాడి కేంద్రాన్ని ఇన్చార్జి ఎంపీడీవో ఎల్‌వి.అప్పారావు పరి శీలించారు. ముందుగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో ఎల్వి అప్పారావు మాట్లాడుతూ గ్రామ సచివాలయం సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలందరికీ గర్భిణీలకు పోషకాహారం మెనూ ప్రకారం ప్రతిరోజు అందించాలని అన్నారు. అలాగే సచివాలయం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల గురించి అడిగి తెలుసు కున్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందాలని గ్రామ సచివాలయం సిబ్బంది పని చేయాలని అన్నారు. అనంతరం గ్రామ సచివాలయం సిబ్బంది రికార్డుల్లో పరిశీలచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఇరువురు అరెస్ట్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : గత సంవత్సరం అక్టోబరు నెల 18వ తేదీన పార్వతీపురం పట్టణం సారికవీధిలో షేక్ రఫీ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నేరస్తులనుఅరెస్టు చేసినట్లు పార్వతీపురం పట్టణ ఎస్ఐ ఫకృద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఇందిరా కాలనీకి చెందిన సొండి శ్రీధర్, అతని స్నేహితుడు దేవుపల్లి నవీన్, మరొక వ్యక్తి కలిసి 18.10.22 రాత్రి వారాలు పండగ పూర్తయిన తరువాత షేక్రఫీ ఇంటికి సరిగా తాళాలు వెయ్యకుండా నిద్రిస్తున్న విషయం గమనించి మూడవ వ్యక్తిని కాపలాగా ఉంచి, వీరిద్దరూ ఇంట్లో చొరబడి, బంగారు వస్తువులు, డబ్బు ఒక సెల్ ఫోన్ దోచుకొని, వాటాలు వేసుకొని అక్కడినుంచి పరార య్యారన్నారు. సిసిఎస్ కానిస్టేబుల్ ఉదయ్ కుమార్ ఇచ్చిన సమాచారం ఆధారంగా, పట్టణ పోలీసులు ఇద్దరినీ అరెస్టు చేసి వారి నుంచి చోరీ సొత్తు, రెండు బంగారు ఉంగరాలు, చెవి దుద్దులు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకు న్నారన్నారు. వ్యక్తి, మరికొంత చోరీ సొత్తు గురించి గాలిస్తున్నట్లు తెలిపారు.

మహిళా పోలీస్ వెల్ఫేర్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా మయూరి

విశాలాంధ్ర - రేగిడి : మండలం తోకలవలస సచివాలయ మహిళ పోలీస్‌గా పనిచేసిన కల్పనా మయూరి రాష్ట్ర సచివాలయ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమెకు జిల్లా సచివాలయ మహిళా పోలీసులు అభినందనలు తెలిపారు. ఏపీ గ్రామ, వార్డ్ సచివాలయ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి కలసికట్టుగా కృషి చేస్తామన్నారు. ఆయా సచివాలయ పరిధిలో శాంతి భద్రతలు కాపాడుతానన్నారు.

ఎగ్జామినర్లకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - బెలగాం : ఈనెల 26వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీయట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలకు ఎగ్జామినర్లుగా వ్యవ హరించబోయే లెక్చరర్లకు మంగళ వారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓరియంటెషన్ ట్రైనింగ్ నిర్వ హించారు. పరీక్ష విధుల నిర్వహణ, పాటించవలసిన నియమ నిబం దనలను గూర్చి విజయనగరం జిల్లా ఆర్ఐఓ మజ్జి సత్యనారాయణ వివరించారు. ఈ ట్రైనింగ్ నుద్దేశించి పార్వతీపురం మన్యం డిఐఈఓ డి. మంజులవీణ డిఈసి మెంబర్లు ఎల్.వి.ఎన్ జగన్నాథరావు, ఎస్. రామకృష్ణ. హై పవర్ కమిటీ మెంబర్ వై. నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఆకులరాజు మాట్లాడారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటని, జూవాలజీ, సైన్స్ సబ్జెక్టులకు చెందిన వందమంది లెక్చరర్లు ఈ ట్రైనింగ్‌లో పాల్గొన్నారు. ఈ సంవత్సరం సత్యనారాయణ తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందచేయడమే లక్ష్యంగా గృహసారథులు పనిచేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పురపాలక సంఘం పరిధిలో గల 15 వార్డు సచివాలయంల వారీగా గృహ సారథులతో వరుస పార్టీ సమీక్ష కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న నేపథ్యంలో మంగళవారం దేవాంగుల దేవాంగుల సంక్షేమ భవనంలో వార్డుల సచివాలయం కన్వీనర్లు, గృహ సార థులు మరియు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యా చరణపై వచ్చే నెల 18వ తేదీ నుంచి గృహ సారథులు ఇంటి ఇంటికి వెళ్లి నిర్వహించ బోయే లి"జగన్ అన్నే మా భవిష్యత్తు"లి ప్రచార కార్యక్రమం నిర్వహణపై అనుసరించాల్సిన విధి విధా నాలను, అలానే కుటుంబాల వారీగా ప్రజలకు పూర్తి స్థాయిలో బరోసాగా నిలుస్తూ వారి సమస్యలను, అవసరాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మున్సి పాలిటీలో వైసీపీ పార్టీ మరింత బలోపేతం చేయడమే మన అందరం ప్రధాన లక్ష్యంగా చేసుకుని రానున్న 2024 సాధారణ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రతీ ఒక్క రూ విధిగా బాధ్యతలు తీసుకుని సీఎం వైఎస్ జగన్ గారిని మళ్లీ సీఎంగా గెలిపించు కోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క గృహ సారది, కార్యకర్త, నాయకుల బుజ స్కందాలపై కలదని తెలిపారు. అందుకు ముందుగానే పార్టీ కేడర్ అంతా సమా యత్తం అవ్వాలి అని మరీ ముఖ్యంగా సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు మీ మీ పరిధిలో గల ప్రతీ ఇంటి ఇంటికి వెళ్లి వారితో మమేకమై, వారి సమస్యలు, ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటుగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అలానే వారికి ఈ మూడన్నరేళ్ళ కాలంలో అందచేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించాలన్నారు.ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ జేసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, స్థానిక కౌన్సిలర్ తాడ్డి అరుణ శంకర్రావు, కోఆప్షన్ సభ్యులు షేక్ గౌష్యా బేగం సఫి, ఇతర కౌన్సిలర్ సభ్యులు అర్ చిన్నం నాయుడు, ఎస్ లావణ్య, బి ఆనంద్, ఏఎంసి డైరెక్టర్ షేక్ సకీనా జాని, వైసీపీ సీనియర్ నాయకులు వి నేతాజీ, ఆకుల శ్రీనివాస రావు, గండి ప్రభావతి, షేక్ జలాల్, ఆయా వార్డు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

26న ప్రజ్ఞా వికాసం పరీక్ష

విశాలాంధ్ర - కురుపాం : 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 26 వ తేదీన ప్రజ్ఞా వికాసం పరీక్ష కురుపాం లో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మరియు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞా వికాసం పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ పరీక్ష రాయడానికి ఆసక్తి గల అభ్యర్థులు 25 రూపాయలు ఫీజు చెల్లిం చాలని ఉదయం 10 గంటల నుంచి 11.30 నిమిషాలు వరకు జరుగుతుందని ప్రధమ బహుమతి 5000, ద్వితీయ బహుమతి 3000, తృతీయ బహుమతి 2000 రూపాయలు అందజేయడం జరుగు తుందని ఈ అవకాశాన్ని 10వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసు కొవాలని ఆసక్తిగల అభ్యర్థులు 7671994813, 9441969693 గల నంబర్లకు సంప్రదించాలని కోరారు

పనితీరుపై ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - రేగిడి : సచివాలయ ఉద్యోగుల పని తీరుపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో గన్నవరపు కాశీవిశ్వనాథరావు అన్నారు.మంగళవారం తోకలవలస సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు తనిఖీ చేశారు. వివిధ ప్రభుత్వ సర్వీసులను పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

విశాలాంధ్ర - కొమరాద : విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు అన్నారు. కొమరాడ మండలం ఆర్.ఆర్. బి.పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఉలిపిరి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మంగళ వారం సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి అందరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. భోజన కార్యక్రమంలో ఆహారాన్ని తనిఖీ చేశారు. శుభ్రమైన త్రాగు నీరు, పౌష్టికాహారం అందరు విద్యార్థినులకు అందించాలని ఉపాధ్యాయులను సూచించారు. పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం అన్నారు. ఆరోగ్యం బాగుంటే విద్యపై శ్రద్ధ పెట్టగలరని ఆయన చెప్పారు. పౌష్టిక ఆహారం తీసుకోక పోవడం వలన రక్త హీనత వస్తుందని ఆయన అన్నారు. విద్యార్థినులకు రక్త పరీక్షలు చేయించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థినుల హీమోగ్లోబిన్ వివరాలతో తీవ్ర రక్త హీనత, సాధారణ రక్త హీనత ఉన్న వారి వివరాలు పరిశీలించి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకుంటున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ లో భాగంగా డి.ఇ.సి, అల్బెండజోల్ మాత్రలు వేసుకున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. కడుపులో నులి పురుగుల నివారణకు డి.ఇ.సి, అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని చెప్పారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో రాంబద్రపురం వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బీజేపీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - పార్వతీపురం : ఉత్తరాంధ్ర పట్ట భద్రుల శాసన మండలి బీజేపీ అభ్యర్థిగా పివిఎన్ మాధవ్ బుదవారం నామినేషన్ దాఖలు చేస్తారని మన్యం జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. విశాఖ జిల్లా పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి నామినేషన్ దాఖలు చేస్తారని చెప్పారు. బీజేపీ నేతలు,అభిమానులు హాజరు కావాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి గూర్చి 8885862057 సెల్ ఫోన్ కు మిస్డ్ కాల్ ఇచ్చి మరింత సమాచారాన్ని తెలుసు కోవాలన్నారు.

స్పందన కమిటీ సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కృష్ణ మహేష్ రెడ్డి అధ్యక్షతన మండల స్పందన కమిటీ సమావేశం నిర్వ హించారు. పలు అంశాలపై చర్చించారు. అన్ని శాఖల అధికారులు తూ.చ తప్పకుండా స్పందన కార్యక్రమం నిర్వహించాలని, సకాలంతో స్పందించాలని కోరారు. శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి గూర్చి వివరించి సత్ఫలితాలు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో పరిపాలన అధికారి ప్రసాద్, ఎస్ఐ నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎంపికలో సామాజిక న్యాయం: ఎస్సీకమిషన్ మెంబర్ జయమణి

విశాలాంధ్ర - సీతానగరం : ఖాళీ అయిన 18 ఎమ్మెల్సీ స్థానాల్లో సామాజిక న్యాయం పాటిస్తూ దేశచరిత్రలో ఏముఖ్యమంత్రి చేయని విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు చేసి చూపించారనీ ఎస్సీ కమిషన్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే సవరపు జయమని తెలిపారు.మంగళ వారం ఆమె తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చేసిన సామాజిక న్యాయం వలన రాబోయే ఎన్నికల్లో వైఎ స్సార్సీపీ అఖండ విజయం సాధిస్తుందన్నారు. 2024 ఎన్నికలలో మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రెండో సారి భాధ్యతలు చేపట్టడం ఖాయమని, 175కు 175 సీట్లు సాధిస్తారని తెలిపారు. అన్ని వర్గాలు కూడా వైఎస్సార్సీపీ పార్టీ, ప్రభుత్వ తీరును మెచ్చుకుంటున్నారని చెప్పారు.

డీఈఓ కవిరిపిల్లి ప్రభుత్వ పాఠశాల తనఖీ



విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో కవిరి పిల్లి గ్రామంలో ఫిబ్రవరి 21 మంగళవారం రోజు జిల్లా విద్యా శాఖాధికారి వారి రమణ ఆకస్మికంగా ఎంపీపీ కవిరిపల్లి మరియు జెడ్‌పిహెచ్ ఎస్ సంబర తనిఖీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా మరియు ఎండిఎం పరిశీలించారు. అప్ కమింగ్ ఎస్ఎస్‌సి స్టూడెంట్స్‌కి చదువుకునే ప్రణాళిక వివరించడం జరిగింది. దీనిలో జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరావు మరియు ఏ పీఓ హరి ఉపాధ్యాయుల యొక్క లెసన్ ప్లాన్, టీచర్ డైరీ మరియు ఇయర్లీ ప్లాంట్స్ పరిశీలించారు.

ఏపీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర - బెలగాం : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు 2023 డైరీని మంగళవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆవిష్క రించారు. అలాగే మన్యం జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడుతో పాటు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు లోచర్ల రమేష్ పలువురి అధి కారులకు ఎపియుడబ్ల్యూజె సభ్యులు యూనియన్ డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజె జిల్లా కన్వీనర్ అల్లువాడ కిషోర్, సీనియర్ జర్నలిస్టులు అక్షర సూర్య ఎడిటర్, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) జాతీయ కౌన్సిల్ సభ్యులు గంగి శ్రీనివాసరావు, జి. పోలినాయుడు, నాగావళి ఎక్స్ ప్రెస్ ఎడిటర్ సత్యనారాయణ పాణిగ్రాహి వార్త రిపోర్టర్ బత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఎకరాకు సాగునీరు నీరందించే చర్యలు తీసుకోవాలి

- వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత నివ్వాలి
- తోటపల్లి ప్రోజెక్టుపై సంతృప్తి వ్యక్తం చేసిన సీపీఐ రాష్ట్రబృందం

విశాలాంధ్ర, గరుగుబిల్లి/ పార్వతీపురం/బెలగాం : రాష్ట్రంలోని ప్రతీఎకరాభూమికి సాగునీరు అందించే చర్యలు ప్రభుత్వమే చేపట్టాలని,వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని, రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం గరుగుబిల్లి మండలంలోని తోటపల్లి బ్యారేజి, ఎడమకాలువలను ఆయనతో పాటు రాష్ట్ర సిపిఐ కార్యవర్గం నాయకులతో కలిసి సందర్శన చేశారు.ముందుగా ప్రోజెక్టు వివరాలు, సాగు విస్తీర్ణం, నిధుల కేటాయింపు తదితర అంశాలపై తోటపల్లి ప్రోజెక్టు డిఈ రఘునాధనాయుడు, ఏఈ కిషోర్ లు మ్యాప్ చూపించి వివరించారు. మూడు జిల్లాల్లో సాగునీరు అందించే సామర్థ్యం కలిగిన తోటపల్లి ప్రోజెక్టుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కుడి కాలువ ద్వారా 117 కిలో మీటర్ల పొడవున కాలువలు ఏర్పాటు చేశామని, దీనిద్వారా లక్షా31వేయిఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా ఇంతవరకు 82వేల ఎకరాలకు నీరు అందించిన ప్రభుత్వము మిగిలిన 50వేలఎకరాలకు కూడా నీరందించే చర్యలు త్వరితగతిన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 13న తుంగభద్ర డ్యాంనుంచి ప్రాజెక్టుల సందర్శన ప్రారంభం చేశామని విజయవాడ వెళ్ళాక ఇరిగేషన్ నిపుణులు, అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి ప్రాజెక్టులు పనితీరు, సాగునీరు, సందర్శనలో వెలుగులోకి వచ్చిన అంశాలు చర్చిస్తామని తెలిపారు.ఎమ్మెల్సీల సామాజిక న్యాయం గూర్చి ప్రశ్నించగా జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బాగుందని, బిసిలకు పెద్దపీట వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో వారికి కీలకమైన అధికారాలు ఇవ్వాలన్నారు.ఈబృందంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జేవీ సత్యన్నారాయణ మూర్తి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఓబులేసు, అక్కినేని వనజ, జి. ఈశ్వరయ్య, దేగా ప్రభాకర్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మెన్ పీ.కామేశ్వర రావు, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఏ. విమలలతో పాటు సీపీఐ మన్యం జిల్లా కార్యదర్శి కె మన్మథరావు, సహాయ కార్యదర్శి జీవన్, కార్యవర్గ సభ్యులు ఈవి నాయుడు, సూరయ్య, బుడితి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీశ్ ఇంటికి వెళ్లి కొద్దిసేపు రాష్ట్ర రాజకీయాలు, ఎమ్మెల్సీ ఎన్నికలు గూర్చి ముచ్చటించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణను జగదీష్, టిడిపి నాయకులు కలిసి సత్కరించారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి,టీడీపీ నేతలు జి.రవికుమార్, కొల్లి తిరుపతిరావు,కోలవెంకటరావు, అక్కేన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై రామక్రిష్ణ ముచ్చట్లు: మన్యం జిల్లాలో ప్రాజెక్టులు సందర్శనకు విచ్చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పార్వతీపురం ప్రధాన రోడ్డులో టీకొట్టుదగ్గర టీ తాగుతూ జిల్లాపై అక్కడ ఉండే స్థానికులతో ముచ్చటించారు. పార్వతీపురంకు చెందిన ప్రముఖ కథా రచయిత గంటేడ గౌరునాయుడు అయనను, సీపీఐ రాష్ట్ర నాయకులను కలసి మాట్లాడారు. ఆయన రాసిన పాడుదుమా స్వేచ్ఛాగీతం ను వారంతా అభినందించారు. ఆయనతో పాటు స్నేహ కళాసాహితీ అధ్యక్షులు జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానం వల్ల ఇతరుల జీవితాలలో వెలుగులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అవయవ దానం వల్ల ఎందరో జీవితాలలో అది వెలుగులు నింపుతుందని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి ఈశ్వర్ కౌశిక్‌లు అన్నారు. మంగళవారం నాడు తిరుమల మేడికోవర్ హాస్పిటల్ మరియు జీవన్ ధాన్ ఆధ్వర్యంలో అవయవదానంపై నిర్వహించిన అవగాహన ర్యాలీని వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవయవ దానంపై తిరుమల మెడికవర్, జీవన్దాన్ అవగాహన ర్యాలీని నిర్వహించడం ఎంతైనా అభినందనీయమని అన్నారు. మనదేశంలో అవయవ దానంపై ఎన్నో అపోహలు ఉన్నాయని, సరియైన గైడెన్స్ లేకపోవడంతో అత్యంత విలువైన అవయవాలు ఎవరికి అక్కర రాకుండా పోతున్నాయని అన్నారు. అవయవ దానంపై మనదేశంలో ప్రజలకు ఎంతో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలు మూలంగా అవయవ దానం అంటే మనకు సంబంధం లేనిది అనే భావన ప్రజల్లో ఉందన్నారు. అవయవదానం చేయడం అంటే మన శరీరాన్ని ముక్కలు చేయడం అనే విధంగా వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. విదేశాలతో పోలిస్తే మనదేశంలో అవయవ దానం చేసే వారి సంఖ్య చాలా తక్కువ అని అన్నారు. అవయవ దానం చేసిన వారిని వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల మెడ్కోవర్ వైద్యులు డాక్టర్ రామారావు, డాక్టర్ మహేష్, విజయనగరం మేడికోవర్ ఇంచార్జ్ డాక్టర్ పద్మ కుమార్, రోటరీ క్లబ్, ఐఎంఏ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఆర్టీసీ ఆదాయం రూ.3,90,000/-

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మహా శివరాత్రి సందర్భంగా స్థానిక ఎస్.కోట డిపో నుండి పుణ్యగిరికి, సన్యాసయ్యపాలెంలోని గుడికి ఈ నెల 18, 19 తేదీలలో 31 ప్రత్యేక బస్సులు యాత్రికుల కొరకు నడివించామని, రెండు రోజుల్లో మొత్తం 35వేల మందికి పైగా ప్రయాణికులను తరలించడం ద్వారా రూ.3,90,000 ఆదాయం సమాకూరినట్లు డిపో మేనేజర్ కె. రమేష్ మంగళవారం తెలియజేశారు. గత సంత్సరం 29 బస్సులు నడవగా రూ. 3,75,000 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆర్టీసీని ఆదరించిన ప్రయాణికులకు డిపో మేనేజర్ రమేష్, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేసారు.

మాతృభాష సారథులు బాలలే..

విశాలాంధ్ర - బొబ్బిలి : మాతృభాష పరిరక్షణ సారథులు బాలలేనని నారాయనప్ప వలస పాఠశాల ప్రధానోపాధ్యాయులువెజ్ సి రాజు అన్నారు. మంగళ వారం పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శతక పద్యాల పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు శతక పద్యాల పుస్తకాలను పంపిణీ చేశారు.అనంతరం జె సి రాజు మాట్లాడుతూ ఎవరి మాతృభాషను వారు పరిరక్షించుకోవాలని పిలుపు నిచ్చారు. తెలుగు వారిగా మన మాతృభాషా అయిన తెలుగు ను వినియోగంలోకి తేవాలన్నారు.పరభాషను నేర్చుకున్నా మాతృభాషను విడువ కూడదన్నారు. తెలుగులో మాట్లాడటం, రాయటం, వినియోగంలోకి తేవడం, చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పరభాషా వ్యామోహంలో పడకుండా మాతృభాష పట్ల ఇష్టత కలిగి ఉండాలని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు భానుప్రకాష్, శ్రీనివాసరావు, మురళి రామ చంద్రరావు, మహేష్‌లు పాల్గొన్నారు.

పోలమాంబ అమ్మవారి జాతరకు రాష్ట్రస్థాయి గుర్తింపు

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి జాతరకు రాష్ట్రస్థాయి జాతరగా గుర్తింపు లభించిందని దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎంవి సురేష్ బాబు వెల్లడించారు. మంగళవారం ఐదవ జాతర సందర్భంగా ఆయన పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రస్థాయి గిరిజన జాతరగా గుర్తించడం జరిగిన నేపథ్యంలో సందర్శించడానికి వచ్చానని ఆయన తెలిపారు తన సందర్శనలో ఎన్నో లోటుపాట్లు కనిపించాయని రాష్ట్రస్థాయికి తగ్గట్టుగా ఇప్పటినుండే శరవేగంగా అడుగులు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు సదురు గుడి ఆలయ అభివృద్ధి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయమని రాధాకృష్ణ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దాలినాయుడుకు ఆయన సూచించారు ప్రత్యేకంగా దేవాదాయ శాఖ అన్ని విధాల ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించడం ఉందని ఆయన తెలిపారు అలాగే అనవసరంగా జరుగుతున్న ఖర్చులను తగ్గించుకొని ఆలయానికి వచ్చే ఆదాయం పెంపుదలకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు ఆ దిశగా అడుగులు వేసేలా ఈవో రాధాకృష్ణకు పలు సూచనలు చేశారు.

ఎమ్మెల్సీగా ఎన్.రామారావు ఎంపిక అభినందనీయం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఇటీవల ఎమ్మెల్సీలుగా ప్రకటించిన వారిలో ఉత్తరాంధ్ర రాజకీయంగా వెనుకబడిన జిల్లా శ్రీకాకుళం జిల్లా నుంచి ఎన్ రామారావు యాదవ్ కు అవకాశం కల్పించడం అభినందనీయమని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు గదుల వెంకటరావు యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యాదవులకు గుర్తింపు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. రానున్న కాలంలో కూడా యాదవులకు సుముచితస్థానం కల్పించాలని కోరారు.

ఉపాధి పనులను పరిశీలించిన ఏపీవో

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని భూదేవి పేట బంగారమ్మపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీవో సిహెచ్ రామారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతన దారులమస్తరులను పరిశీలించారు. అనంతరం వేతన దారుల సంఖ్య పెంచాలని సూచించారు

తారకరత్న చిత్రపటానికి నివాళులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సినీ నటుడు మరియు టిడిపి నాయకులు ఇటీవల మరణించిన నందమూరి తారకరత్న శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని పట్టణంలో ఉన్న లీలామహల్ థియేటర్లో తారకరత్న సేవా సమితి, జిల్లా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎం అప్పారావు తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే ఎంతోమంది అభిమానులను ఆయన సొంతం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ చక్రి, ఎస్.కుమార్, మోహన్, శ్రీను, చిన్న, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే బీసీలకు సమన్యాయం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : బీసీలకు సామాజిక న్యాయాన్ని నిజం చేసింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా బిసి సంఘం అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి డైరెక్టర్ సంఘం రెడ్డి బంగారు నాయుడు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామేశ్వరపు రామారావు, పార్టీ జోనల్ ఇంచార్జ్ ముచ్చు శ్రీనివాసరావులు అన్నారు. మంగళవారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేస్తున్న ప్రతి అడుగులో సామాజిక న్యాయం తన విధానం అన్నది ప్రస్ఫుటంగా కనిపిస్తోందన్నారు. 18 ఎమ్మెల్సీ స్థానాలకు గాను 11 బీసీలకు కేటాయించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించిన సామాజిక మహా విప్లవమని తెలిపారు. బీసీలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సామాజిక న్యాయ ప్రధాతగా నిలుస్తున్నారని, 25 మంది మంత్రులులో ఏకంగా 11 మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చారని అన్నారు. తాజాగా ప్రకటించిన 18 మంది ఎమ్మెల్సీలు లో 11 మంది బీసీలకు అవకాశం ఇవ్వడం చరిత్రలో లెక్కించదగ్గ సువర్ణ అధ్యాయమని అన్నారు. రాజ్యాధికారంలో బీసీలకు వాటా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. విజయనగరం నియోజకవర్గంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో వారి సలహా, సూచనలతో 35 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి జ్యోతిరావు పూలే విగ్రహం పక్కనే సావిత్రిబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేయడం, తాను ఓసి అయిన తను అందరివాడిని అని నిరూపించి, బీసీలకు అన్ని విధాల ప్రోత్సహించడం , పదవులు కల్పించడం పట్ల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు లకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో నగర పార్టీ అధ్యక్షులు ఆసపు వేణు, కార్పొరేటర్ పతివాడ గణపతి, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి చలుమూరి ఫణి రాజశేఖర్ తదితరులున్నారు.

అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో గిరిజన క్రీడాకారులు ప్రతిభ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రం (ద్రోణాచార్య స్టేడియంలో)లో ఫిబ్రవరి 16వ తేదీ నుండి 19 వరకు జరిగిన 4వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా గిరిజన క్రీడాకారులు చక్కటి ప్రతిభ కనబరిచారని కోచ్, రిటైర్డు నవోదయ విద్యాలయం ఫిజికల్ డైరెక్టర్ చాపా రామచంద్రరావు తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ జాతీయ చాంపియన్ షిప్ పోటీల్లో పత్రిక దొరబాబు హైజంపులో బంగారు పతకం, 110 మీటర్ల హార్డిల్స్ లో కాంస్యం, సింగారం సిభో 110 మీటర్ల హార్డిల్స్ లో బంగారు పతకం, సోడే సంజీవరావు ట్రిపుల్ జంపులో రజతం, ఆరిక భుజంగ రావు 35ం జావెలిన్ త్రో కాంస్యం, 1500 మీటర్ల పరుగులో కాంస్య పతకాలు, కుంబురుక మోహనరావు హేమర్ త్రో పోటీల్లో కాంస్య పతకం గెలుపొందారని వెల్లడించారు. ఈ పోటీల్లో విజయనగరం జిల్లా నుండి మొత్తం 22 మంది గిరిజన క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. మారుమూల గ్రామాలకు చెందిన గిరిజన క్రీడాకారులు జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు నవోదయ విద్యాలయంకి చెందిన పూర్వ విద్యార్థులు రాంబాబు (బెంగళూరు), విద్యాసాగర్ (హైదరాబాద్) అవసరమైన ఆర్థిక సాయం అందించారన్నారు. ఇక గుంటూరులో జరిగిన రాష్ట్ర పోటీల్లో గిరిజన క్రీడాకారులు 43పతకాలు సాధించారని గుర్తు చేశారు. కాగా మారుమూల ప్రాంతాలకు చెందిన గిరిజన క్రీడాకారులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ పోటీల్లో పాల్గొనెలా చేస్తూ పతకాలు గెలుచుకునేలా ప్రోత్సహిస్తున్న కోచ్ రామచంద్రరావు, ఆర్థిక సహకారం అందిస్తున్న రామ చంద్రరావు మాస్టారు శిష్యులకు గిరిజన క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలావుండగా 4వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో పతకాలు గెలుచుకున్న క్రీడాకారులను అభినందించారు.

సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషి చేయాలి : ఉపసభాపతి కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మార్చి 13న జరిగే ఉత్తరాంధ్ర పట్ట బద్రుల ఎన్నికలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ను గెలిపించే బాధ్యత పార్టీ శ్రేణులు అందరి పైన ఉందని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం సాయంత్రం తన నివాసంలో జరిగిన రింగ్ రోడ్డు జోన్ పరిధిలో 4,5,6,7,8,10,19,27, 28,29 డివిజన్లు అలాగే 30,31,32,33,34,35,36. డివిజన్లకు సంబంధించి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్య కార్యకర్త కష్టపడితేనే పార్టీ విజయం సాధిస్తుందని, అలాగే కార్యకర్త సంతోషంగా ఉంటేనే పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల విషయంపై మాట్లాడుతూ ఓటు నమోదు కార్యక్రమం పార్టీపరంగా చేయించడం జరిగిందని, అలాగే ఎన్నికల రోజున పోలింగ్ చేయించుకునే బాధ్యత కూడా పార్టీ శ్రేణులపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో జేసీఎస్ కన్వీనర్లు, పార్టీ జోనల్ ఇన్చార్జిలు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు , వార్డు పార్టీ ఆయా విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ధర్మానను కలిసిన బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - తెర్లాం : రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ను బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు శ్రీకాకుళంలోని ఆయన నివాసంలో కలిశారు. పెండింగ్‌లో ఉన్న బొబ్బిలి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని, అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని,అలాగే పాముల గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటించాలని కోరారు. తెర్లాం మండలం పాములవలస సర్పంచ్ చప్పా ఈశ్వరరావు గ్రామానికి సంబంధించి న పలు సమస్యలు మంత్రి ధర్మాన దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా పాములవసను రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని విన్నవించారు.దీనికి మంత్రి ధర్మాన స్పందిస్తూ తప్పనిసరిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెర్లాం మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, నాయకులు కూడా మంత్రిని కలిసి పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు అని తెర్లాం పలువురు సర్పంచ్‌లు విశాలాంధ్ర విలేకర్‌తో తెలిపారు.

జగదీష్‌ను కలిసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రాజెక్టులు సందర్శనకు విచ్చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సందర్శన అనంతరం మాజీ ఎమ్మెల్సీ, టీడీపి రాష్ట్ర కార్యదర్శి ద్వారపు రెడ్డి జగదీశ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. టీ తాగుతూ రాష్ట్ర, జిల్లా రాజకీయాలు గూర్చి, వచ్చే నెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు గూర్చి చర్చించారు.ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమాప్రభ గూర్చి, టీడీపి అభ్యర్థి డాక్టరు చిరంజీవిల మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్ల గూర్చి మాట్లాడారు. 2024 ఎన్నికలపై కూడా ముచ్చటించారు . మొదటి సారి తనఇంటికి విచ్చేసిన రామక్రిష్ణను జగదీశ్, అతని భార్య మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవిలు ఆయన్ని సత్కరించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు గుంట్రెడ్డి రవికుమార్ , కొల్లి తిరుపతిరావు, కోలా బాబు తదితరులు పాల్గొన్నారు.

సీతం విద్యార్థులకు అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఉపకారవేతనం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సీతం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పదకొండు మంది విద్యార్థులకి ఎపిటిఎ (అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్) ప్రతినిధుల వారిచే ఒక్కొక్కరికి 231అమెరికన్ డాలర్లు (సుమారు 20000 రూపాయలు) ఉపకార వేతనాలుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉన్నత చదువులు కోసం ఈ ఉపకారవేతనం ప్రోత్సాహాన్ని, స్ఫూర్తిని నిపుతుందని మరియు ఆర్థికంగా సహాయం అందిస్తున్న ఆప్త సంస్థకి కృతజ్ఞతలు తెలిపారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్. మజ్జి శశి భూషణ్ మాట్లాడుతూ ఇటువంటి ప్రోత్సహం ప్రతి సంవత్సరము అందిస్తున్న ఆప్త (ఎపిటిఎ) వారికి, మరియు విద్యార్థులను వారి తల్లితండ్రులను అభినందిస్తూ మిగతా విద్యార్థుల కి కూడా స్ఫూర్తి నింపే విధంగా వారు చదువులో రాణించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. డి.వి. రామమూర్తి, మెకానికల్ విభాగాధిపతి చెలపాక. వెంకటలక్ష్మి ,శ్రీ సీ హెచ్.ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థి దశ నుంచే ఆరోగ్యానికి ప్రాదాన్యతనివ్వాలి

విశాలాంధ్ర - జామి : విద్యార్థి దశనుంచే ఆరోగ్యానికి ప్రాదాన్యత నిచ్చి ఆరోగ్యకర సమాజానికి వారధిగా నిలవాలని హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. అనిల్ ప్రేమ్ కుమార్ సూచించారు. మంగళవారం జామిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లింగ వివక్షతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. లింగ వివక్షత లేని సమాజానికి విద్యార్థి దశ నుంచే చైతన్యం కలిగి ఉండాలని కోరారు. రక్త హీనత రాకుండా విద్యార్థులు పౌష్టికా హారంతో పాటు పాఠశాల హెచ్‌బి పరీక్షలు చేయించుకుని ఐఎఫ్ఎ మాత్రలను ప్రతీ గురువారం మింగాలని కోరారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సఖీ గ్రూపులను విజయవంతం చేయాలని తెలిపారు. విద్యార్థులు ఖాళీ సమయాలలో ఆర్యోగ్య విద్యపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అబ్దుల్ రహమాన్, ఆరోగ్య సహాయకులు లత, సత్య ప్రసాద్ ఎంఎల్‌హెచ్‌పిలు నిహారికా, లిఖిత, ఆశాలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధులు మంజూరు

విశాలాంధ్ర - వంగర : సంగమేశ్వర ఆలయ ఆలయ అభివృద్ధికి తమఎం పి లాడ్స్ నిధులనుండి మంజూరు చేయనున్నట్టు విజయనగరం పార్లమెంట్ సభ్యులుబెల్లాన చంద్రశేఖర్ తెలియజేశారు. మంగళవారం నాడు సంగమేశ్వరుని దర్శించుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు.పవిత్ర పుణ్యక్షేత్రం వద్దను మహిళలుస్నానాలు, తదితర సౌకర్యాలు కల్పించాలని, ఇక్కడ స్త్రీలు ఇబ్బందు లను ఆయన దృష్టికి తీసుకెళ్లగా,ఆలయం వద్దను మరుగుదొడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణంనకు అంచనాలు తయారు చేస్తేవాటికి అవసరమైన నిధులు సకూరుర్చనున్నట్లు ఆయన చెప్పారు.దేవాలయం అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరైందని, అయితే ఈ నిధులకు 20 లక్షలరూపాయలు డిపాజిట్ చేయాలని, ఈ డిపాజిట్ నిధులుకు సహకరించాలని ఎంపిపీ సురేష్ ముఖర్జీ,ఆలయ చైర్మన్ బోను ఆనందరావు కోరారు. కొంతమేర నిధులు సి ఎం ఆర్ఎండి తదితరులు కొంతవరకూ సహకరిస్తున్నారని,తమ వంతు సహకారం అందివ్వాలని ఆయన్ని కోరారు. సహకరిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. అంతే కాకుండా మద్దువలస ప్రోజెక్టు షట్టర్లు మరమ్మతులకు 8 లక్షల రూపాయలు, నీలయ్యవలస వద్దను తోటపల్లి బ్రాంచికాల్వపనులకు 2లక్షలరూపాయలు, వంగర తహశీల్దార్ కార్యాలయం నకుసంబంధించి అధ్నాపు ట్రాన్సార్మర్ తదితర పనులకు 3.07 లక్షల రూపాయలు కేటాయించినట్లు పేర్కొన్నారు. తలగాం గ్రామంలో ఎస్.సి కాలనీ అదనపు ట్రాన్స్ ఫార్మర్, పోల్స్ వేయటానికి 3.40 లక్షల రూపాయలు, కొండశాఖరాపల్లి కొత్తవలస, గీతనాపల్లి ఎస్.టి కాలనీ, కొట్టిశ, మద్దివలస, లక్ష్మింపేట, అరసాడ, రుషింగి, మగ్గూరు,సంగాం, వంగర గ్రామాల్లో అదనపు పోల్స్ ఏర్పాటు కోసం 25లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఎంపి చంద్రశేఖర్ తెలియజేశారు. ముందుగా సంగమేశ్వర ఆలయం వద్దకు వచ్చిన ఎంపి బెల్లాన చంద్ర శేఖర్‌కు స్థానిక ఎంపిపీ సురేష్ ముఖర్జీకి స్వాగతం

పూర్వపు కమిషనర్ లిల్లీ పుష్పనాధంకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - పాలకొండ : నగర పంచాయతీ పూర్వపు కమిషనర్ లిల్లీ పుష్పనాధాన్ని స్థానిక ఎమ్మెల్యే వి. కళావతి మంగళవారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది పాలకొండ క్షేమంగా చేరిన సందర్భంగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆమెతో పాటు మున్సిపల్ కౌన్సిలర్‌లు వై.మన్మథరావు, నీలాపు శ్రీనివాసరావు, పల్లా భానుబాబు, కిల్లా రి మోహనరావు, వై. జయరాం, కె. లక్ష్మీ, కె. వెంకటరమణ, బాసూరు కాంతారావు, కె. బాబి, టి. రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఘనంగా అవతార్ మెహర్ బాబా 125 వ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అవతార్ మెహర్ బాబా సందేశాలు విశ్వఖ్యాతిని పొందాయని, తమ పర భేదం లేకుండా కులమతాలకు అతీతంగా అందరూ కలసి మెలసి జీవించాలని అవతార్ మెహర్ బాబా సెంటర్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి అన్నారు. బాబా 125వ జయంతి వేడుకలు స్థానిక ఉల్లి వీధి ఆర్యవైశ్య వెల్ఫేర్ భవనంలో నిర్వహించారు. జయంతి మహోత్సవాలు ప్రపంచమంతటా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అభాగ్యులకు సేవచేస్తు, ఆకలితో వున్నవారికి కడుపు నింపాలని, సమసమాజ నిర్మాణమే బాబా కోరుకునే వారని అన్నారు. సభ్యులు చెక్కా త్రినాథ్ గారి సౌజన్యంతో బాబా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమం అధ్యక్షుడు కే.రామారావు పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి.

గుండెపోటుతో లెక్చరర్ మృతి

విశాలాంధ్ర - పాలకొండ : పట్టణానికి చెందిన వారాడ ఈశ్వర రావు(49) సోమవారం అర్ధరాత్రి గుండె పోటుతో పాలకొండలో ఆయన నివాసంలో మృతిచెందారు. ఈయన వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పార్ట్‌టైం అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. అంకిత భావంతో తన వృత్తి చేస్తూ అందరి మన్ననలు పొందారు. ఈయన మరణంతో విషాదచాయలు అలుముకున్నాయి.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలోని జెడ్‌పి హైస్కూల్‌లో పోలింగ్ బూత్‌లను జిల్లా ఎస్పీ దీపికాపాటిల్ మంగళవారం తనిఖీ చేసారు. త్వరలో ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీస ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ బూత్ భద్రతపై ఆమె పరిశీలన చేసారు. పోలింగ్ కేంద్రంలోని బూత్‌ల వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న వసతి సౌకర్యాలపై పాఠశాల హెచ్ఎం అబ్దుల్ రహమాన్ ఎస్పీకి వివరించారు. భద్రతా ఏర్పాట్లును సక్రమంగా అమలు చేయాలని స్థానిక ఎస్ఐ జి. వీరబాబుకు సూచించారు. పోలింగ్ కేంద్రంపట్ల సంతృప్తి వ్యక్తం చేసారు.

రాజశేఖర్‌ను కలిసిన నర్తు రామారావు

విశాలాంధ్ర - పాలకొండ : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపీ నుంచి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శ్రీకాకుళం జిల్లా, ఇచ్చాపురం ప్రాంతానికి చెందిన నర్తు రామారావును ఖరారు చేశారు. మంగళవారం వైసీపీ అగ్ర నాయకులు పాలవలస రాజశేఖరం, పి. విక్రాంత్‌ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బుధ వారం శ్రీకాకుళం కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఈ ప్రాంత వైసీపీ నాయకులు, అభిమానులు హాజరయ్యే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఆర్‌ఓ ప్లాంట్‌ను పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని పురిటిపెంట న్యూ కాలనీలో గల ఆర్వో ప్లాంట్ ను గజపతినగరం మండల తాసిల్దార్ అరుణ కుమారి పరిశీలించారు. మంగళవారం ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఈ తనిఖీ కార్యక్రమం జరిగిందని ఈ సందర్భంగా అనుమతి పత్రాలు తదితర అంశాలను పరిశీలించారు. అన్ని సక్రమంగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు

డి.గదబవలస ఎంపీయూపీ స్కూల్ సందర్శన

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో డి.గదబవలస ఎంపియుపి స్కూల్ ను మంగళ వారం పరిశీలించిన ఎంఈఓ జే.త్రినాదరావు ఈ కార్యక్రమంలో స్కూల్‌లో జరుగుతున్న ప్రయర్‌ను విద్యార్థుల అటెండెన్ ను వారి అకాడమిక్ లెవెల్స్ ను పరిశీలించారు. విద్యార్థుల వర్క్ బుక్స్, నోట్ బుక్స్,హోం వర్క్ బుక్స్ ను పరిశీలించి ఉపాధ్యాయులు బోధించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.మరుగుదొడ్లు ను మధ్యాహ్న భోజన తయారీ విధానం ను పరిశీలించారు. జేవికే ఉపయోగాన్ని,త్రాగు నీటినీ, స్కూల్ రికార్డ్సను పరిశీలించారు.